ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No:/2023/87888

ఎడిటర్; నాగేంద్ర సంపుటి : 01 | సంచిక : 268 | హైదరాబాద్ బుధవారం 28-12 - 2024 పేజీలు : 4 | వెల రూ.6/-




### మన్మోహన్ సింగ్ భౌతికకాయానికి

## నివాళులు అర్పించిన సీఎం చంద్రబాబు..

అమరావతి: ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పార్థివదేహానికి నివాళులు అర్పించారు. చంద్రబాబుతో పాటు కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, టీడీపీ ఎంపీలు కేశినేని చిన్ని, డాక్టర్ బైరెడ్డి శబరి కూడా మన్మోహన్ సింగ్ కు నివాళులు అర్పించారు. 2లో



### హోంమంత్రి ఇలాకాలో

## మెగా జాబ్ మేళా !

**1000కి పైగా ఉద్యోగాలు**

**తరలివస్తున్న టాప్ -50 కంపెనీలు**

హోంమంత్రి ఇలాకాలో రేపు (శనివారం) మెగా జాబ్ మేళా జరగనుంది. యువతకు 1000కి పైగా ఉద్యోగావకాశాలు కల్పించేందుకు టాప్-50 కంపెనీలు తరలివస్తున్నట్లు హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. 2లో



### వైసీపీకి మరో షాక్..

## రాజకీయాలకు మాజీ ఐఏఎస్ గుడ్ బై!

వైసీపీకి మరో షాక్ తగిలింది. ఇప్పటికే పలువురు కీలక నేతలు పార్టీకి రాజీనామా చేయగా.. తాజాగా మరో నేత పార్టీకి గుడ్ బై చెప్పారు. వైసీపీకి మాజీ ఐఏఎస్ అధికారి ఇంతియాజ్ రాజీనామా చేశారు. రాజకీయాలకు గుడ్ బై చెప్పాలని నిర్ణయించుకున్నట్లు ప్రకటించారు. 2లో




## విద్యుత్ ఛార్జీల పెంపు: ఆందోళన బాటపట్టిన వైసీపీ

కర్నూలు : పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని కోరుతూ కర్నూల్ నగరంలో శుక్రవారం వైసీపీ ఆధ్వర్యంలో భారీ ఆందోళన నిర్వహించారు. పాణ్యం మాజీ ఎమ్మెల్యే, నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ కాటసాని రాంభూపాల్ రెడ్డి నేతృత్వంలో వైసీపీ శ్రేణులు ఆందోళన నిర్వహించడంతో పాటు విద్యుత్ శాఖ కార్యాలయాన్ని ముట్టడించారు.




వెలగపూడి : గాలివీడు ఎంపీడీఓ జవహర్ బాబుపై మండల పరిషత్ కార్యాలయంలో వైసీపీ నేత సుదర్శన్ రెడ్డి, అతని అనుచరులు తీవ్రస్థాయిలో దాడి చేశారు. ఈ దాడి ఘటనపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సీరియస్ అయ్యారు. దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

### ఎంపీడీఓ పై వైసిపి నేతలు దాడి

## పవన్ కళ్యాణ్ ఆగ్రహం



మన్యంలో సాంస్కృతిక సంబురం
అరకు, మారేడుమిల్లిలో ఉత్సవాలు
పెద్ద ఎత్తున తరలిరానున్న టూరిస్టులు
గిరిజన సంప్రదాయం కాపాడే చర్యలు
శ్రీకాకుళం, అరకు ప్రాంతాలకు ప్రాధాన్యం
సవర, థింసా, కొమ్ముబూర, కోయ నృత్యాల ప్రదర్శన
అలరించనున్న పులి వేషాలు, స్ట్రీట్ డ్యాన్స్‌లు
జనవరి 31 నుంచి మూడు రోజులు అరకు ఉత్సవ్
ఫిబ్రవరి 23 నుంచి మారేడుమిల్లి ఉత్సవ్
టూరిజం ప్లేసులో ప్లాస్టిక్ వస్తువులపై నిషేధం
జనవరి నుంచి అమల్లోకి కొత్త రూల్స్ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలన్న అధికారులు 2లో

## మన్యంలో సాంస్కృతిక సంబురం :అరకు, మారేడుమిల్లిలో ఉత్సవాలు

పెద్ద ఎత్తున తరలిరానున్న టూరిస్టులు
గిరిజన సంప్రదాయం కాపాడే చర్యలు
శ్రీకాకుళం, అరకు ప్రాంతాలకు ప్రాధాన్యం
సవర, థింసా, కొమ్ముబూర, కోయ నృత్యాల ప్రదర్శన
అలరించనున్న పులి వేషాలు, స్ట్రీట్ డ్యాన్స్‌లు
జనవరి 31 నుంచి మూడు రోజులు అరకు ఉత్సవ్
ఫిబ్రవరి 23 నుంచి మారేడుమిల్లి ఉత్సవ్
టూరిజం ప్లేసులో ప్లాస్టిక్ వస్తువులపై నిషేధం
జనవరి నుంచి అమల్లోకి కొత్త రూల్స్
ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలన్న అధికారులు

అరకులోయ: మన్యంలో సాంస్కృతిక సంబురం నెలకొంటోంది. అరకు ఉత్సవ్ పర్యాటకులను రమ్మంటోంది. టూరిజం కోసం ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో అరకు సందర్శనకు వచ్చే పర్యాటకుల్లో జోష్ నెలకొంది. మూడు రోజులపాటు అరకు ఉత్సవ్‌ని ఘనంగా నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. దీంతో స్థానికులు, సందర్శకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

కాలరాత్రిలో ధూంధాం

అరకు ఉత్సవ్ మళ్లీ ప్రారంభంకానుంది. మూడు రోజుల పాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అలరించనున్నాయి. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల సంప్రదాయాలూ ప్రతిబింబించేలా ప్రదర్శనలు చేపట్టేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. శ్రీకాకుళం సవర, అరకు ప్రాంతంలోని థింసా, కొమ్ముబూర, కోయ నృత్య ప్రదర్శనలు, పులి వేషాలు, స్ట్రీట్ డ్యాన్స్‌లు ఉండేలా చూస్తున్నారు. స్థానిక కళాకారులు, విద్యార్థులను కార్యక్రమంలో భాగస్వాములను చేస్తున్నారు. మూడు రోజులపాటు అరకులోయ ప్రధాన రహదారి, పర్యాటక ప్రాంతాలు విద్యుద్దీపాల కాంతులతో మెరిసిపోనున్నాయి. కాలరాత్రిలో ధూంధాం చేసేందుకు టూరిస్టులు రెడీ అవుతున్నారు.

**పర్యాటకుల్లో నూతన జోష్..**

అయిదేండ్ల తర్వాత అరకు ఉత్సవ్‌ని నిర్వహించేందుకు ఏపీ ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఈ నేపథ్యంలో అరకులోయ పర్యాటకుల్లో కొత్త జోష్ నెలకొంది. ఉత్సవ్‌లో భాగంగా హాట్ ఎయిర్‌బెలూన్, సాంస్కృతిక కార్యక్రమాలు, రంగోలి పోటీలు, ఆటలు, నిర్వహించనున్నట్లు కలెక్టర్ దినేష్‌కుమార్ తెలిపారు. ప్రస్తుతం అరకులో పర్యాటక సీజన్ నడుస్తోంది. ఇప్పటికే వారాంతంలో టూరిస్టులు అరకులోయకు పోటెత్తుతున్నారు. ఈ ఉత్సవ్‌తో అరకు లోయకు మరింత ఎక్కువ సంఖ్యలో టూరిస్టులు వచ్చే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో స్థానిక చిరు వ్యాపారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పర్యాటకుల సంఖ్య పెరిగితే తమ వ్యాపారాలు బాగుంటాయని అంటున్నారు.

**సందడే సందడి..**

జనవరి 31వ తేదీ నుంచి మూడు రోజులపాటు అరకు ఉత్సవ్‌ను ఘనంగా నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. కలెక్టర్ అధ్యక్షతన పర్యాటక రంగ అభివృద్ధిపై సమీక్ష జరిగింది. మారేడుమిల్లి ఉత్సవాలు ఫిబ్రవరి 23వ తేదీ నుంచి 25వ తేదీ వరకు మారేడుమిల్లిలో నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. అరకు, బొర్రాగుహలను ప్లాస్టిక్ ఫ్రీ డెస్టినేషన్‌గా ప్రకటించినట్లు వెల్లడించారు. ఆయా ప్రాంతాల్లో ఎటువంటి ప్లాస్టిక్ నీటి సీసాలు తీసుకురావొద్దని నిషేధం విధించినట్టు పేర్కొన్నారు. ఆయా ప్రాంతాలను సందర్శించే టూరిస్టులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఈ నిబంధనలు జనవరి 1వ తేదీ నుంచి అమల్లోకి వస్తాయి. అరకు, మారేడుమిల్లి ఉత్సవ్‌ల నిర్వహణకు మూడు కోట్ల రూపాయల చొప్పున మంజూరు చేయాలని ప్రభుత్వానికి కలెక్టర్? ప్రతిపాదనలు పంపించామన్నారు.

## మన్మోహన్ సింగ్ భౌతికకాయానికి నివాళులు అర్పించిన సీఎం చంద్రబాబు..



అమరావతి: ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పార్థివదేహానికి నివాళులు అర్పించారు. చంద్రబాబుతో పాటు కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, టీడీపీ ఎంపీలు కేశినేని చిన్ని, డాక్టర్ బైరెడ్డి శబరి కూడా మన్మోహన్ సింగ్ కు నివాళులు అర్పించారు. అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ.. దేశం గొప్ప ఆర్థిక సంస్కర్తను కోల్పోయిందని విచారం వ్యక్తం చేశారు. దేశానికి మన్మోహన్ అవిశ్రాంతంగా సేవలందించారని, ఆయన మరణం ఎంతో బాధాకరమని పేర్కొన్నారు.

## విద్యుత్ ఛార్జీల పెంపు: ఆందోళన బాటపట్టిన వైసీపీ




కర్నూలు : పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని కోరుతూ కర్నూల్ నగరంలో శుక్రవారం వైసీపీ ఆధ్వర్యంలో భారీ ఆందోళన నిర్వహించారు. పాణ్యం మాజీ ఎమ్మెల్యే, నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ కాటసాని రాంభూపాల్ రెడ్డి నేతృత్వంలో వైసీపీ శ్రేణులు ఆందోళన నిర్వహించడంతో పాటు విద్యుత్ శాఖ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాలసాని రాంపాల్ రెడ్డి మాట్లాడుతూ%8ా% ఐదేళ్లు విద్యుత్ చార్జీలు పెంచమని ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విద్యుత్ చార్జీలను పెంచారన్నారు. తక్షణమే పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించేంత వరకు ప్రజల పక్షాన వైఎస్సార్‌సీపీ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. సూపర్‌సిక్స్ హామీలతో గత ప్రభుత్వం కన్నా మెరుగైన సంక్షేమ పథకాలు ఇంటింటికీ అందిస్తామని చెప్పి మాట తప్పుతున్నారన్నారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల వ్యవధిలో రెండు సార్లు విద్యుత్ చార్జీలు పెంచడం దుర్మార్గమైన చర్య అన్నారు.

సామాన్య, మధ్యతరగతి ప్రజలపై ఈ ప్రభుత్వం రూ.15,485 కోట్ల పన్ను భారాలు మోపడం తగదన్నారు. పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలనే డిమాండ్‌తో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లాలోని అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఆందోళనలో భాగంగా విద్యుత్ శాఖ ఎస్సీ పుల్లారెడ్డికి అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. అంతకుముందు కర్నూలు నగరంలో స్థానిక ఎస్టీబీసీ కళాశాల నుంచి వైఎస్సార్‌సీపీ శ్రేణులతో కలిసి కేవీఆర్ కళాశాల ఎదురుగా ఉన్న విద్యుత్ శాఖ కార్యాలయం (పవర్ హౌస్) వరకు కర్నూలు జిల్లా వైసీపీ అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి నేతృత్వంలో ఆందోళన చేపట్టి వినతిపత్రం అందజేశారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న చంద్రబాబు ప్రభుత్వం వైఖరి మారే వరకు పోరాటం చేస్తామని ఈ సందర్భంగా కర్నూలు జిల్లా వైసీపీ అధ్యక్షులు ఎస్ఎం మోహన్ రెడ్డి అన్నారు. అప్పటికీ ప్రభుత్వం తన మొండి వైఖరి విడనాడకుంటే ప్రజలను ఏకం చేసి ప్రత్యక్ష ఆందోళనలు చేపడతామని ప్రకటించారు. ఈ నిరసన కార్యక్రమంలో వైసిపి జిల్లా నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, సమన్వయకర్తలు, ప్రజలు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీల పెనుభారాన్ని తగ్గించండి.. మాజీ ఎమ్మెల్యే..ఎమ్మెల్సీ..

నంద్యాల బ్యూరో, డిసెంబర్ 27 : రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం కేవలం 6నెలల వ్యవధిలోనే రెండు సార్లు విద్యుత్ చార్జీలను పెంచి రాష్ట్ర ప్రజలపై కరెంటు చార్జీల బాదుడును పెంచిందని, పెంచిన కరెంట్ చార్జీలను కూటమి ప్రభుత్వం వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ వైసిపి పార్టీ ఆధ్వర్యంలోనంద్యాలలో నిరసన చేపట్టారు. శుక్రవారం వైఎస్సార్సీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి, మాజీ ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష, మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీసా, ఎంపీపీ శెట్టి ప్రభాకర్, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యర్తలు, విద్యుత్ వినియోగదారులు పెద్ద ఎత్తున నంద్యాల పట్టణం సాయిబాబ నగర్ ఆర్చ్ నుండి ర్యాలీగా తరలి వచ్చి విద్యుత్ శాఖ కార్యాలయంలో ఎస్ఈ సుధాకర్ కుమార్ కు పెంచిన చార్జీలను తగ్గించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. అలాగే స్థానికంగా పెండింగ్లో ఉన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని కోరారు.

%మాజీ ఎమ్మెల్యే శిల్పారవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ%8ా%. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ప్రజల వద్దకు వెళ్లి విద్యుత్ చార్జీలను పెంచమని మోసపు వాగ్దానాలను గుప్పించారని విమర్శించారు. అయితే ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కుతూ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారంలో ఉన్న 6నెలల కాలంలో రెండుసార్లు విద్యుత్ చార్జీలను పెంచి రాష్ట్ర ప్రజలపై దాదాపుగా 15485కోట్ల అదనపు భారాన్ని మోపడం దారుణమన్నారు. ఈ నేపథ్యంలో విద్యుత్ చార్జీల బాదుడుపై పోరాటానికి సిద్ధం అయ్యామన్నారు. విద్యుత్ చార్జీలను పెంచి ప్రజల నడ్డివిరుస్తున్నారని తెలిపారు. ఎన్నికల సందర్భంగా చంద్రబాబునాయుడు అనేక సభల్లో జగన్మోహన్ రెడ్డి బాదుడే బాదుడని వెటకారంగా మాట్లాడటాన్ని ప్రజలు గమనించారని, అయితే నేడు చంద్రబాబు పెంచిన విద్యుత్ చార్జీలు బాదుడే బాదుడు కాదా అని సూటిగా ప్రశ్నిస్తున్నామని ఎద్దేవా చేశారు. అలాగే సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా నీకు 15వేలు, నీకు 15వేలు, నీకు 18వేలు, నీకు 18వేలు అంటూ చెప్పిన పథకాలు ఎక్కడికి పోయాయని ప్రశ్నించారు. స్మార్ట్ మీటర్లు బిగిస్తే నాడు చంద్రబాబు నాయుడు వాటిని పగులగొట్టండని పిలుపు నిచ్చారని, నేడేమో స్మార్ట్ మీటర్లను బిగించుకోండని చెప్పడం ఎంతో విడ్డూరంగా ఉందన్నారు. 200 యూనిట్లు ఉచితంగా పేదలకు ఇస్తామని చెప్పి విద్యుత్ బిల్లులను వసూలు చేస్తున్నారని గుర్తుకు చేశారు.

ప్రజలకు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సంపద సృష్టిస్తున్న సంపద ఎక్కడికి పోతున్నది, ఎవరి జేబుల్లోకి పోతున్నదో చెప్పాలన్నారు. రైతన్నలకు గిట్టుబాటుధరను కల్పించండని రైతన్నలు రోడ్డునెక్కారని, టీడీపీ కూటమి ప్రభుత్వం దారుణంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. పెన్షన్ల పరిశీలన పేరుతో అనేక పెన్షన్లను తొలగించే ప్రక్రియను చేపడుతున్నారని ఇది సరికాదన్నారు. డైవర్షన్ రాజకీయాలను చేస్తూ ప్రజలను ప్రక్కదారి పట్టించేందుకు టీడీపీ చేస్తున్న ప్రయత్నాలను ప్రజలు గమనిస్తున్నారని, టీడీపీ మోసపు మాటలను నమ్మరని, ప్రజలు కూటమి ప్రభుత్వ విధానాలను తిరస్కరిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పి.పి.మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, వైఎస్ఆర్సిపి కౌన్సిలర్స్, కోఆప్షన్ సభ్యులు, వార్డు ఇన్చార్జిలు, సర్పంచులు, ఎంపీటీసీలు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## వైసీపీకి మరో షాక్.. రాజకీయాలకు మాజీ ఐఏఎస్ గుడ్ బై !

వైసీపీకి మరో షాక్ తగిలింది. ఇప్పటికే పలువురు కీలక నేతలు పార్టీకి రాజీనామా చేయగా.. తాజాగా మరో నేత పార్టీకి గుడ్ బై చెప్పారు. వైసీపీకి మాజీ ఐఏఎస్ అధికారి ఇంతియాజ్ రాజీనామా చేశారు. రాజకీయాలకు గుడ్ బై చెప్పాలని నిర్ణయించుకున్నట్లు ప్రకటించారు.

ఐఏఎస్ అధికారిగా వాలంటరీ రిటైర్మెంట్ తీసుకుని ఎన్నికల ముందు వైసీపీలో చేరిన ఇంతియాజ్%8ా% కర్నూలు నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయారు. అప్పటి నుంచి పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వస్తున్న ఇంతియాజ్ ఇప్పుడు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. రాజీనామా లేఖను పార్టీ అధినేత జగన్‌కు పంపించారు.

## హొంమంత్రి ఇలాకాలో మెగా జాబ్ మేళా !



1000కి పైగా ఉద్యోగాలు
తరలివస్తున్న టాప్ -50 కంపెనీలు

హొంమంత్రి ఇలాకాలో రేపు (శనివారం) మెగా జాబ్ మేళా జరగనుంది. యువతకు 1000కి పైగా ఉద్యోగావకాశాలు కల్పించేందుకు టాప్-50 కంపెనీలు తరలివస్తున్నట్లు హొంమంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. ఏపీలో నిరుద్యోగ యువతకు 20 లక్షల ఉద్యోగాలందించాలన్న లక్ష్యంతో సీఎం చంద్రబాబు నాయకత్వంలోని ప్రభుత్వం సంకల్పించుకున్నట్లు ఆమె స్పష్టం చేశారు.తన సొంత నియోజకవర్గం పాయకరావుపేట స్పేసెస్ డిగ్రీ కాలేజీలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళాను సద్వినియోగపరచుకోవాలని ఈ సందర్భంగా మంత్రి పిలుపునిచ్చారు. నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖ ఆధ్వర్యంలో ఉదయం 9గం.లకు ప్రారంభమయ్యే మెగా జాబ్ మేళాలో ఐటీ, ఫార్మా, ఆటోమొబైల్ రంగాలకు చెందిన ప్రముఖ సంస్థలు పాల్గొంటున్నట్లు తెలిపారు.

పదో తరగతి నుంచి పీజీ వరకూ ఏ అర్హత ఉన్నా ఈ మెగా జాబ్ మేళాలో పాల్గొని తగిన ఉద్యోగాలకు ప్రయత్నించవచ్చని హొంమంత్రి స్పష్టం చేశారు.

## ఎంపీడీఓ పై వైసిపి నేతలు దాడి : పవన్ కళ్యాణ్ ఆగ్రహం

వెలగపూడి : గాలివీడు ఎంపీడీఓ జవహర్ బాబుపై మండల పరిషత్ కార్యాలయంలో వైసీపీ నేత సుదర్శన్ రెడ్డి, అతని అనుచరులు తీవ్రస్థాయిలో దాడి చేశారు. ఈ దాడి ఘటనపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సీరియస్ అయ్యారు. దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

అన్నమయ్య జిల్లా గాలివీడు ఎంపీడీఓ శ్రీ జవహర్ బాబుపై దాడి ఘటనను ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తుందని, మండల పరిషత్ కార్యాలయంలోకి చొరబడి దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకొంటామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ప్రకటించారు. విధి నిర్వహణలో ఉన్న %వీాణుా% పై దాడి చేయడం అప్రజాస్వామిక చర్య, ఇటువంటి దౌర్జన్యాలకు, రౌడీ చర్యలకు కూటమి ప్రభుత్వంలో తావు లేదని స్పష్టం చేశారు. గాలివీడు ఎంపీడీఓపై చోటు చేసుకున్న దాడి ఘటన గురించి అధికారులతో ఆయన చర్చించారు..

కారకులైన నిందితులపై కఠినంగా వ్యవహరించాలని, బాధిత ఎంపీడీఓకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. ఎంపీడీఓకు, ఆయన కుటుంబానికి ధైర్యం చెప్పాలని సూచించారు. జవహర్ బాబుపై దాడి చేసినవారికి రాజ్యాంగం పట్ల, ప్రజాస్వామ్యం పట్లా ఏ మాత్రం గౌరవం లేదని అర్థం అవుతోందని, దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా బలమైన సంకేతం ఇవ్వాలని చెప్పారు. మండల పరిషత్ కార్యాలయంలో చోటు చేసుకున్న అప్రజాస్వామిక దాడిపై విచారణ చేయడంతోపాటు ఎంపీడీఓ ఆరోగ్యం గురించి వాకబు చేసి నివేదిక ఇవ్వాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ ను ఆదేశించారు

ఇక జవహర్ బాబును పరామర్శించి ధైర్యం చెప్పాలని ఆయన నిర్ణయం తీసుకున్నారు. ఈ నేపథ్యం లోనే రేపు పవన్ కడప వెళ్లనున్నారు. వైసీపీ నాయకుల దాడిలో గాయపడి, కడప రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గాలివీడు ఎంపీడీఓ జవహర్ బాబును పరామర్శించనున్నారు.



## అంతర్గత సీసీ రోడ్ లు, అప్రోచ్ రోడ్ల నిర్మాణాల్లో

# రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచిన కర్నూలు జిల్లా

**అంతర్గత సీసీ రోడ్ లు, అప్రోచ్ రోడ్ల నిర్మాణాల్లో రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచిన కర్నూలు జిల్లా**

**రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి**

**ఇళ్ళ నిర్మాణాల్లో పురోగతి లేకపోతే చర్యలు తప్పవు**

**పెండింగ్ లో ఉన్న చెత్త సంపద తయారీ కేంద్రాల నిర్మాణాలు జనవరి చివరి నాటికి పూర్తి చేయాలి**

**రానున్న 3 నెలల్లో ఉపాధి హామీ అమలులో వంద శాతం లక్ష్యాలను సాధించాలి**

**ఎమ్ఎస్ఎమ్ఈ సర్వే లో వేగవంతం కావాలి**

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

కర్నూలు, డిసెంబర్ 27 (రిపబ్లిక్ న్యూస్):- పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా నిర్మిస్తున్న అంతర్గత సీసీ రోడ్లు, అప్రోచ్ రోడ్లను 82 శాతం పూర్తిచేసి రాష్ట్రంలో కర్నూలు జిల్లా మొదటి స్థానంలో నిలిచిందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు.. శుక్రవారం కలెక్టరేట్ నుండి హౌసింగ్, రెవెన్యూ సదస్సులు, పిజిఆర్ఎస్, పంచాయతీ రాజ్ సీసీ రోడ్లు, ఉపాధి హామీ, ఎమ్ఎస్ఎమ్ఈ సర్వే తదితర అంశాలపై స్పెషల్ ఆఫీసర్లు, డివిజన్, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీ రాజ్ ఇంటర్నల్ సీసీ రోడ్ల పనులకు సంబంధించి జిల్లాలో 813 సీసీ రోడ్ల పనులు, 17 అప్రోచ్ రోడ్లు పనులకు గాను ఇప్పటివరకు 682 పనులు పూర్తి చేసి 82 శాతం పురోగతి సాధించి రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉన్నామని కలెక్టర్ పేర్కొన్నారు..మిగిలిన రోడ్ల నిర్మాణాలను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు..కృష్ణగిరి, పెద్దకడబూరు, మద్దికెర, చిప్పగిరి, కౌతాళం, మంత్రాలయం మండలాలు 75 శాతం కంటే తక్కువ ప్రోగ్రెస్ సాధించాయని, రోడ్ల నిర్మాణపు పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తిచేయాలని కలెక్టర్ సంబంధిత మండలాల ఎంపిడిఓ లను ఆదేశించారు...

రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ తహాశీల్దార్లను ఆదేశించారు.. ఇప్పటివరకు 513 అర్జీలను పరిష్కరించారని, పరిష్కారాన్ని వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. దేవనకొండ మండలంలో ఒక అర్జీ కూడా పరిష్కారం కాకపోవడంతో కలెక్టర్ తహాశీల్దార్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు.. సదస్సులు మొదలయి 21 రోజులైనా ఒక్క అర్జీ కూడా పరిష్కారం కాకపోవడం ఏంటని కలెక్టర్ తహాశీల్దార్ ను ప్రశ్నించారు..చిన్న చిన్న సమస్యలను కూడా పరిష్కారం చేయకుండా ఏం చేస్తున్నారని కలెక్టర్ ప్రశ్నించారు..రెవెన్యూ శాఖా మంత్రి, సి సి ఎల్ ఎ లు ఈ అంశం పై ప్రతిరోజూ సమీక్షలు నిర్వహిస్తుంటే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఎలా అని కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు..తహాశీల్దార్ పై తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జాయింట్ కలెక్టర్, పత్తికొండ ఆర్డీవో లను ఆదేశించారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీల పరిష్కారం పై రోజు తనకు నివేదిక అందజేయాలని కలెక్టర్ డిఆర్ఓ ను ఆదేశించారు. 4,5 మండలాల్లో రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీలను ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయకుండా కేవలం ఎండార్స్మెంట్ మాత్రమే అప్లోడ్ చేస్తున్నారని కలెక్టర్ దృష్టికి రాగా కచ్చితంగా అర్జీని కూడా అప్లోడ్ చేయాలని కలెక్టర్ తహాశీల్దార్ లను ఆదేశించారు .

హౌసింగ్ కి సంబంధించి జనవరి 3వ తేదిన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పూర్తైన లక్ష ఇళ్లను ప్రారంభించే కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా జరుగనుందని, ఆ మేరకు జిల్లాలో పూర్తయిన ఇళ్లను ప్రారంభించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇందుకోసం నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియామకం చేస్తూ ఉత్తర్వులను సిద్ధం చేయాలని కలెక్టర్ హౌసింగ్ పీడీని ఆదేశించారు..

ఇళ్ళ నిర్మాణంలో కొంత కదలిక వచ్చిందని, అయితే పూర్తి స్థాయిలో ప్రోగ్రెస్ లేదని కలెక్టర్ పేర్కొన్నారు.. ఆదోనిలో గత వారంలో 316 ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసి మంచి ప్రోగ్రెస్ చూపించారన్నారు... పత్తికొండ డివిజన్ లో 32 ఇళ్ళు, కర్నూలు డివిజన్ లో 24 ఇళ్ళు మాత్రమే పూర్తి అయ్యాయని, వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కర్నూలు, పత్తికొండ ఆర్డీఓ లను ఆదేశించారు.. గత వారంలో మంత్రాలయం లో ఒక్క ఇల్లు, నిర్మించారని, ఈ వారం జీరో ప్రోగ్రెస్ ఉందని కలెక్టర్ మంత్రాలయం హౌసింగ్ ఏఈ మీద ఆగ్రహం వ్యక్తం చేశారు.. పెద్ద కడుబూరు లో కూడా ప్రోగ్రెస్ లేదని, మంత్రాలయం ఎంపిడిఓ, హౌసింగ్ ఏఈ లతో పాటు మంత్రాలయం స్పెషల్ ఆఫీసర్, పెద్దకడుబూరు స్పెషల్ ఆఫీసర్ లు కూడా హౌసింగ్ యాక్షన్ ప్లాన్ తీసుకొని రేపు జిల్లా కేంద్రానికి రావాలని కలెక్టర్ ఆదేశించారు..ఈ వారం లో లేఅవుట్ లలో ఎలాంటి సమస్యలు లేకపోయినా పురోగతి తీసుకొని రాకుండా, చివరి స్థానంలో ఉన్న 10 ఇంజినీరింగ్ అసిస్టెంట్లను జిల్లా కేంద్రానికి పిలిపించాలని కలెక్టర్ హౌసింగ్ పీడిని ఆదేశించారు..ఇళ్ళ నిర్మాణాల్లో ప్రోగ్రెస్ లేకపోతే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు..




ఉపాధి హామీ పనులకు సంబంధించి కొన్ని మండలాల్లో అధికారులు పట్టించుకోవడం లేదని కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు..కూలీలను సమీకరించకుండా ఏదో ఒక కారణం చెప్తున్నారని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు.. కోడుమూరు, చిప్పగిరి, ఓర్వకల్లు, నందవరం, ఎమ్మిగనూరు, ఆదోని, వెల్దుర్తి, కృష్ణగిరి మండలాలు ఉపాధి పనులు కల్పించడంలో చాలా వెనుకబడి ఉన్నారని, చిన్న చిన్న కారణాలు చెప్తూ పనులు కల్పించకపోవడం ఏంటని కలెక్టర్ అధికారులను ప్రశ్నించారు.. రానున్న 3 నెలల్లో వంద శాతం లక్ష్యాలను సాధించేలా పనులు కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

ఎంపిడిఓ లు క్షేత్ర స్థాయి పర్యటనల గురించి తెలుసుకోడానికి టూర్ డైరీ లను తెప్పించాలని కలెక్టర్ జిల్లా పరిషత్ సీఈఓ ను ఆదేశించారు..

గ్రామాల్లో మంచి నీటి ట్యాంకుల క్లీనింగ్, క్లోరినేషన్ చేసే ప్రక్రియలో హొళగుంద, పెద్ద కడుబూరు మండలాలు వెనుకబడి ఉన్నాయని, క్లీన్ చేయించి క్లోరినేషన్ చేయించాలని కలెక్టర్ ఆదేశించారు..2వ ఫేజ్ లో 160 చెత్త సంపద తయారీ కేంద్రాలకు గాను 140 మాత్రమే ఆపరేషన్ లోకి తీస్కొని వచ్చారన్నారు .. పెండింగ్ లో ఉన్న వాటిని త్వరితగతిన ఆపరేషన్ లోకి తీసుకొని రావాలని కలెక్టర్ సంబంధిత మండలాల ఎంపిడిఓ, ఈఓఆర్డీ లను ఆదేశించారు... పెండింగ్ లో ఉన్న చెత్త సంపద తయారీ కేంద్రాల నిర్మాణాలు జనవరి చివరి నాటికి పూర్తి చేయాలన్నారు...

జిఎస్డబ్ల్యూఎస్ కి సంబంధించి ప్రతి ఇంటి ఫోటో ను తీసి జియో కో ఆర్డినేట్స్ క్యాప్చర్ చేయాల్సి ఉందని, పెండింగ్ లో ఉన్న 2 వేల ను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు...అంగన్వాడి కేంద్రాలలో ఉండే 0 నుండి 6 ఏళ్ల పిల్లల వరకు ఆధార్ కార్డుల మంజూరు కు సంబంధించి ఐసిడిఎస్ పిడి, జిల్లా పరిషత్ సీఈవో సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు...సచివాలయం లోని ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ అసిస్టెంట్ లు కేవలం 351 పాఠశాలలను మాత్రమే తనిఖీ చేశారని , 1100 పాఠశాలలను తనిఖీ చేయలేదన్నారు.. ఈ అంశం పై ఆర్డీఓ లు, ఎంపిడిఓ లు,, మండల స్పెషల్ అధికారులు ఈ అంశాల పై సమీక్ష చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

ఎం ఎస్ ఎం ఈ సర్వే ని వేగవంతం చేసి, వచ్చే 20 రోజుల లోపల పూర్తి చేయాలని కలెక్టర్ ఎంపీడీవోల ను ఆదేశించారు. సబ్ కలెక్టర్, ఆర్డీవోలు ఈ అంశంపై సమీక్షించాలని కలెక్టర్ ఆదేశించారు..

వీడియో కాన్ఫరెన్స్లో జాయింట్ కలెక్టర్ డా.బి. నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ వెంకటనారాయణమ్మ, హౌసింగ్ పీడీ చిరంజీవి, జడ్పి సీఈవో నాసర రెడ్డి, పంచాయతీరాజ్ ఎస్ఈ రామచంద్రారెడ్డి, డ్వామా పిడి వెంకట రమణయ్య, డిపిఓ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# యాస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రాం కింద అవార్డులు సాధించిన చిప్పగిరి, మద్దికెర మండలాలు

రెండు మండలాలకు అవార్డులను ప్రకటించిన నీతి ఆయోగ్

చిప్పగిరి మండలానికి రూ.1.50 కోట్లు, మద్దికెర మండలానికి కోటి రూపాయలు మంజూరు

జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

కర్నూలు, డిసెంబర్ 27 ( రిపబ్లిక్ న్యూస్):జిల్లాలో యాస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రాం కింద చిప్పగిరి, మద్దికెర మండలాలు అవార్డులు సాధించాయని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు.. యాస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రాం కింద జిల్లాలోని మద్దికెర, హొళగుంద, చిప్పగిరి మండలాలు ఎంపిక కాగా ఇందులో చిప్పగిరి, మద్దికెర మండలాలు అవార్డులు సాధించాయని కలెక్టర్ పేర్కొన్నారు..ఈ మేరకు నీతి ఆయోగ్ సీఈవో సమాచారం పంపారని కలెక్టర్ తెలిపారు.

నీతి ఆయోగ్ దేశంలో ఎంపిక చేసిన 471 యాస్పిరేషనల్ బ్లాకుల్లో నిర్దేశించిన సూచికల పురోగతిని పరిశీలించి ర్యాంకులను ప్రకటించిందన్నారు..దేశంలో ఎంపిక చేసిన 471 బ్లాకుల్లో జూన్ త్రైమాసికం 2024 లో చిప్పగిరి మండలం దేశంలో 36వ ర్యాంక్, సౌత్ జోన్(ఆంధ్రప్రదేశ్, తెలంగాణ,తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాలు) లో మొదటి ర్యాంక్ సాధించిందని కలెక్టర్ తెలిపారు.. అదే విధంగా సెప్టెంబర్ త్రైమాసికం 2024 లో మద్దికెర దేశంలో 18 వ ర్యాంకు, సౌత్ జోన్(ఆంధ్రప్రదేశ్, తెలంగాణ,తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాలు) లో మూడవ ర్యాంక్ సాధించిందని కలెక్టర్ తెలిపారు...కాగా మన జిల్లా లోని ఈ రెండు మండలాలు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో 2024 జూన్, సెప్టెంబర్ త్రైమాసికాలలో ప్రథమ స్థానంలో నిలవడం విశేషం అని కలెక్టర్ పేర్కొన్నారు..




ఈ మండలాలు నీతి ఆయోగ్ నిర్దేశించిన సూచికల్లో ప్రగతి సాధించి, మంచి ర్యాంకులు పొందడంతో అవార్డులకు అర్హత పొందాయని కలెక్టర్ తెలిపారు...ఈ అవార్డుల ద్వారా చిప్పగిరి మండలానికి రూ.1.50 కోట్లు, మద్దికెర మండలానికి కోటి రూపాయలు మొత్తాన్ని నీతి ఆయోగ్ ప్రకటించిందని కలెక్టర్ తెలిపారు..

# ఏపీలో బీసీ మహిళలకు, యువతకు గుడ్ న్యూస్:-కురువ.రమేష్(ప్రభుత్వ టెలికాం సలహా కమిటీ మెంబర్)

పాములపాడు డిసెంబర్ 27 (రిపబ్లిక్ న్యూస్):-

ఏపీలో బీసీ యువతకు స్వయం ఉపాధి పథకాలు ప్రారంభించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం సిద్ధమైందని ప్రభుత్వ టెలికం సలహా కమిటీ మెంబర్ %ఆ% నందికొట్కూరు నియోజవర్గ యువ నాయకులు కురువ.రమేష్ విలేకరుల సమావేశంలోతెలియజేశారు.సందర్భముగా తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ యువ నాయకులు కురువ.రమేష్ మాట్లాడుతూ కూటమీ ప్రభుత్వం దాదాపు 80వేల మంది బీసీ , ఈబీసీ మహిళలకు 90 రోజులపాటు టైలరింగ్ శిక్షణ ఇవ్వనుందన్నారు. ఆ తర్వాత రూ.24,000 విలువైన కుట్టు మిషన్లు అందిస్తుందన్నారు. అలాగే డీఫార్మా, బీఫార్మసీ కోర్సులు చేసిన యువత జనరిక్ షాపులు ఏర్పాటు చేసుకునేందుకు 8 లక్షల రూపాయలు సాయం చేయనుందన్నారు. ఇందులో 4 లక్షలు సబ్సిడీ, 74 లక్షలు రుణంగా ఉంటుందని,త్వరలోనే మార్గదర్శకాలు ఖరారు చేయనుందన్నారు. గత వైసిపి ప్రభుత్వం యువతీ,యువకులకు ఎటువంటి సబ్సిడీ లోన్స్ లేకుండా చేసిందని, మన కూటమి ప్రభుత్వం నిర్ణయంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగులలో ఆనందం వెళ్ళువిరుస్తుందని అన్నారు.





# దివంగత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించిన ప్రజా సంఘాల నాయకులు

పాములపాడు డిసెంబర్ 27 (రిపబ్లిక్ న్యూస్):-

మండల కేంద్రమైన పాములపాడులో, దివంగత నేత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి, కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎస్.షేక్షావలి, మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి.అంకన్న, జాతీయ మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు నల్లమల.అబ్రహం లు ప్రజా సంఘాల నాయకులతో కలిసి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు.ఈసందర్భంగాకాంగ్రెస్ పార్టీ నాయకుడు-ఎస్.షేక్షావలి, మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కే.అంకన్న, జాతీయ మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు యన్.అబ్రహం లు మాట్లాడుతూ దివంగ నేత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ గారు గొప్ప ఆర్థిక సంస్కర్త ,దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టీ దేశాభివృద్ధికి పాటుపడిన గొప్ప ఆర్థిక సంస్కర్త,మరియు గొప్ప గొప్ప మంచి చట్టాలను తీసుకొచ్చిన ఘనత కూడా ఆయనదే. సమాచార హక్కు చట్టం-2005 , గ్రామీణ ఉపాధి హామీ పథకం-2025,మరియు ఆహార భద్రత చట్టం వంటి చట్టాలు రావడానికి కారకులు ఆయనే అని అన్నారు.నిజాయతీ, ఎటువంటి విమర్శలకు తావు లేకుండా నిరాడంబరుడు అని అన్నారు. ఎలాంటి నాయకులును భవిషత్తుతరం నాయకులు ఆదర్శంగా తీసుకొని దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు దోహద పడాలని కోరారు. దేశం ఒక గొప్ప నాయకుణ్ణి కోల్పోయాం దేశానికి ఇది తీరనిలోటు అని, రాజకీయ జీవిత ప్రారంభములో ఏవిధముగా ఉన్నారో చనిపోయేవరకు కూడా అదే నిరాడంబర జీవితాన్ని గడిపిన గొప్ప నాయకుడు అని కొనియాడారు. ప్రస్తుత రాజకీయ వ్యవస్థలో ఇలాంటి నిజాయతీ నాయకులు చాలా అరుదుగా ఉన్నారని కావున భవిషత్తుతరం నాయకులు వీరిని ఆదర్శంగా తీసుకొని దేశాభివృద్ధికి చిత్తశుద్ధితో పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్ర్యమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎం.తిరుపతయ్య, ప్రజా సంఘాల నాయకులు కే.మైమాకర్, శెట్టి. సంజన, పి.ముర్తుజావలి, ప్రసాద్, ఎన్.ప్రవీణ్, అలీ,తదితరులు పాల్గొన్నారు












# నేరాల కట్టడికి నంద్యాల పట్టణ శివారు ప్రాంతాలపై నిరంతరం డ్రోన్ కెమెరాలతో నిఘా





## జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా

నంద్యాల క్రైం, డిసెంబర్ 27, (రిపబ్లిక్ న్యూస్):

జిల్లాలో ప్రతి సబ్ డివిజన్ నందు వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో గల నేరం జరిగే ప్రదేశాలపై నిరంతరం నిఘా ఏర్పాటు చేసి నేరాలకు జిల్లా పోలీసులు అడ్డుకట్టు వేస్తున్నారు. ఈ సందర్భంగా నంద్యాల తాలూకా, జూపాడు బంగ్లా, డోన్ టౌన్, ఆళ్లగడ్డ టౌన్ పోలీస్ స్టేషన్ల పరిధిలో నిర్మానుష్యమైన ప్రదేశాల్లో డ్రోన్లు నిఘా ఏర్పాటుచేసి, అసాంఘిక కార్యకలాపాలు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు అడ్డు కట్టు వేసేందుకు డ్రోన్ కెమెరాలతో నిఘా పెట్టి గంజాయి వినియోగం, పేకాట శిబిరాలు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం ,న్యూసెన్స్ సృష్టించిన వారిపై నిఘా ఉంచి కేసులు నమోదు చేయడం జరుగుతుంది. కళాశాలలో, పాఠశాల పరిసర ప్రాంతాలలో ఈవిటిజింగ్, చైన్ స్నాచింగ్ వంటి నేరాలు అరికట్టేందుకు ప్రత్యేక చర్యలను డ్రోన్ లతో చేపడుతున్నారు. కావున ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

# ఐ.ఎం.ఎ. జాతీయ పురస్కారాలు అందుకున్న డాక్టర్ మధుసూదన రావు, డాక్టర్ రవి కృష్ణ





-ఐ.ఎం.ఎ. జాతీయ పురస్కారాలు
అందుకున్న డాక్టర్ మధుసూదన రావు, డాక్టర్ రవి కృష్ణ
-. హైదరాబాద్ లో 99 వ ఐ.
ఎం.ఎ.జాతీయ మహా సభలలో ప్రదానం
డాక్టర్ మధుసూదన
రావు కు జీవిత కాల సాధన ---పురస్కారం.
-డాక్టర్ రవి కృష్ణ కు జ్యోతి ప్రసాద్ గంగూలీ సామాజిక
సేవా పురస్కారం.

నంద్యాల డిసెంబర్ 27 (రిపబ్లిక్ న్యూస్) :

హైదరాబాద్ లో శుక్రవారం మొదలైన భారతీయ వైద్య సంఘం 99 వ జాతీయ మహాసభలలో ప్రదానం చేసిన జాతీయ పురస్కారాల లో భాగంగా నంద్యాల ప్రముఖ వైద్యులు ఐ.ఎం.ఎ. రాష్ట్ర మాజీ అధ్యక్షుడు డాక్టర్ రవి కృష్ణ చేసిన మూడు దశాబ్దాల సామాజిక సేవలకు డాక్టర్ జ్యోతి ప్రసాద్ గంగూలీ స్మారక జాతీయ పురస్కారం అందుకోగా, నంద్యాల ప్రముఖ చెవి ముక్కు గొంతు నిపుణులు డాక్టర్ మధుసూదన రావు మూడు దశాబ్దాలుగా చేసిన వైద్య సేవలకు గుర్తింపుగా ఐ.ఎం.ఎ. జాతీయ జీవిత కాల సాధన పురస్కారం అందుకున్నారు. ఐ.ఎం.ఎ. జాతీయ అధ్యక్షులు డాక్టర్ అశోకన్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ అనిల్ కుమార్ నాయక్, నూతన అధ్యక్షులు డాక్టర్ దిలీప్ బన్సాలి ఈ పురస్కారాలు అందించి ఘనంగా సత్కరించి అభినందించారు.

నంద్యాల వైద్యులు జాతీయ పురస్కారాలు అందుకున్న సందర్భంగా రాష్ట్ర ఐ.ఎం.ఎ.అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ నంద కిషోర్, డాక్టర్ బోస్, రాష్ట్ర కార్యవర్గం, నంద్యాల వైద్యులు హర్షం వ్యక్తం చేశారు.

# మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ముగ్గురికి జైలు శిక్ష

నంద్యాల క్రైం, డిసెంబర్ 27, (రిపబ్లిక్ న్యూస్):



మండలంలోని నందమూరి నగర్ వద్ద రోడ్డు పైన వచ్చి పోయే ఆడవారికి పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన వడ్ల రాజశేఖర్, చాకలి మధురాజు, పెద్ద మాతంగి లక్ష్మయ్య అను ముగ్గురు వ్యక్తులు 26వ తేది వారిని నంద్యాల తాలూకా పోలీస్ వారు అదుపులోకి తీసుకొని వారిపై కేసు నమోదు చేశారు. శుక్రవారం గౌరవ జడ్జి ముందు హాజరు పరచగా 30 రోజుల సాధారణ జైలు శిక్ష విధించారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైబర్ క్రైమ్, మహిళలపై జరిగే నేరాలు పై అవగాహన



## - త్రీ టౌన్ ఇన్స్పెక్టర్

నంద్యాల క్రైం, డిసెంబర్ 27, (రిపబ్లిక్ న్యూస్):

జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు నంద్యాల డిఎస్పీ శ్రీనివాసరెడ్డి గారి సూచనలతో నంద్యాల త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ సూర్యమౌళి ఆధ్వర్యంలో శుక్రవారం గవర్నమెంట్ జూనియర్ కళాశాల నందు ప్రస్తుతం సమాజంలో జరిగే సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన కల్పించడంతోపాటు మహిళలపై జరిగే నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఏదైనా అనుకోని సంఘటన జరిగిన వెంటనే 100,112 నెంబర్లకు గాని ఫోన్ చేసి పోలీసు వారి సహాయాన్ని కోరడం వలన తక్షణం పోలీస్ వారు స్పందించి మీకు రక్షణ కల్పిస్తారని తెలియజేశారు. ఎవరైనా సైబర్ క్రైమ్ నేరగాళ్ల వలలో పడి మోసపోతే వెంటనే 1930 నెంబర్ కు గాని సైబర్ క్రైమ్ వెబ్ సైట్ లో గాని లేదా మీ దగ్గరలోని పోలీస్ స్టేషన్ ను సంప్రదించి సహాయం పొందాలని ఇన్స్పెక్టర్ సూర్యమౌళి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ తో పాటు ఎస్సై దేవేంద్ర కుమార్, గవర్నమెంట్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చిన్న మొత్తాలతో ఎక్కువ లాభం... పి ఎం జి



మహానంది, డిసెంబరు27, (రిపబ్లిక్ న్యూస్)

పోస్టాఫీస్ లో నెల నెలా చిన్న మొత్తంలో దాచుకుని ఎక్కువ లాభం పొందవచ్చునని కర్నూలు రీజనల్ పోస్ట్ మాస్టర్ జనరల్ ఉపేంద్ర తెలిపారు. శుక్రవారం నంద్యాల సబ్ డివిజన్ పరిధిలోని మహానంది బి ఓ ను తనిఖీ చేశారు. ఈసందర్భంగా గ్రామ సుచివాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. గ్రామస్తులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పోస్టాఫీస్ లో నెల నెలా తక్కువ సొమ్ము దాచుకుని ఎక్కువ ఆదా పొందవచ్చునన్నారు. అప్పుడే పుట్టిన ఆడపిల్లకు పది సంవత్సరాల లోపు వారికి సుకన్య సమృద్ధి పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరికి ఇన్సూరెన్స్ ఏంతగానో ఉపయోగ పడుతుంది అన్నారు. తక్కువ ప్రీమియం చెల్లించి ఎక్కువ లాభం పొందవచ్చునన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఒక్కరికి పోస్టాఫీస్ అందుబాటులో ఉంటుందన్నారు.అనంతరం నూతనంగా ఎస్ ఎస్ ఏ ఖాతా ను చేసిన చిన్నారికి పాస్ బుక్ ను అందజేశారు. ఈకార్యక్రమంలో సబ్ డివిజన్ ఏ ఎస్ పి సత్యనారాయణ, పార్వతి, పంచాయితీ సెక్రటరీ భాస్కర్,ఎం ఓ లు నరసింహ, రామ శేషిరెడ్డి,బిపిఎంలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు

మహానంది, డిసెంబరు27, (రిపబ్లిక్ న్యూస్ ):



వృత్తిపరంగా ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని ఐ టి డి ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకట శివప్రసాద్ హెచ్చరించారు. శనివారం మహానంది మండల పరిధిలోని గాజులపల్లి రైల్వే స్టేషన్ చెంచుగూడెం లో ఉన్న ఏకోపద్యాయ పాఠశాలను తనిఖీ చేశారు. అక్కడ పాఠశాల మూసి ఉండటంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక్కడ విధులు నిర్వహించే ఉపాధ్యాయుడు గ్రామంలో ఉన్న మరో పాఠశాలలో ఉన్నట్లు తెలుసుకుని సిబ్బంది తో పిలిపించారు.విధుల పట్ల నిర్లక్ష్యం చేసిన ఉపాధ్యాయుడు సుమంత్ కు మెమో జారీ చేయాలంటూ సిబ్బందిని ఆదేశించారు.

# పల్లకిలో విహరించిన మహానందీశ్వర దంపతులు



మహానంది, డిసెంబర్ 27, (రిపబ్లిక్ న్యూస్):

మహానందిలో శుక్రవారం రాత్రి పల్లకిసేవ వైభవంగా జరిగింది. ఈఓ నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వేద పండితులు బ్రహ్మశ్రీ చెందూరి రవిశంకర్ అవధాని,నాగేశ్వర శర్మ, శాంతారాంభట్, హనుమంతశర్మ, అర్చకులు ముందుగా మహానందీశ్వర ఉత్సవమూర్తులను విశేషంగా అలంకరించారు. ఈ సందర్భంగా గణపతి పూజ, అలంకార పూజలు చేసి స్వామి, అమ్మవార్లను పల్లకిలో కొలువు చేశారు. ఆలయ ప్రాకారాల్లో స్వామివార్ల ఉత్సవం వైభవంగా జరిగింది. పలు ప్రాంతాల భక్తులు ఉత్సవంలో పాల్గొన్నారు.